## ‘వెయ్యి గొంతులు..లక్ష డప్పులు’ విజయవంతం చేయాలి



చార్మినార్: పురానాపూల్ స్వామి వివేకానందనగర్ బస్తీలో ఫిబ్రవరి 7న జరగబోవు ‘వెయ్యి గొంతులు.. లక్ష డప్పులు’కార్యక్రమానికి మద్దతుగా దండోరా వేశారు. డప్పులతో దరువు వేస్తూ వచ్చే నెల నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ ఇన్‌చార్జి నరసింహస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ చార్మినార్ ప్రెసిడెంటు చేన్నపాక యాదగిరి మాదిగ, పురానాపూల్ డివిజన్ ఇన్‌చార్జి నంద కిషోర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జంగయ్యమాదిగ, హరిజన అభ్యుదయ సంఘం అధ్యక్షుడు సదానందమాదిగ, మహిళా అధ్యక్షురాలు కొర్ని బేబీ రాణి మాదిగ పాల్గొన్నారు.

## జానపద కళలకు నేటికీ ఆదరణ


అనిల్‌కు మెమొంటో అందిస్తున్న సాయిబాబాచారి

గోల్కొండ: జానపద కళలకు నేటికీ ఆదరణ ఉందని గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవారి వృత్తిపని వారి సంఘం మాజీ అధ్యక్షుడు బి.సాయిబాబాచారి అన్నారు. ప్రముఖ జానపద గేయాల గాయకుడు అనిల్‌ను ఆయన సన్మానించారు. జానపద కళాకారుల కళలను ప్రభుత్వం ప్రోత్సహించాలని, ప్రతి నియోజకవర్గానికి జానపద గేయాలు, జానపద కళారూపాలు నేర్పించడానికి కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. దీని వల్ల నేటి యువత సైతం వాటిని నేర్చుకునే అవకాశం ఉంటుందని అన్నారు.

## ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన



గన్‌ఫౌండ్రీ: ప్రముఖ నృత్య శిక్షణాలయం శ్రీరామ నాటక నికేతన్ ఆధ్వర్యంలో నాట్యగురువులు మంజుల రామస్వామి, వీఎస్ రామమూర్తి శిష్యురాలు జీఎస్ విద్యానందిని భరతనాట్య ఆరంగేట్రం ఆదివారం రవీంద్రభారతిలో కనుల పండువగా జరిగింది. పుష్పాంజలి, గణపతి స్తుతి, జతిస్వరం, థిల్లాన వంటి పలు అంశాలపై చక్కటి హావాభావాలతో సాగిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ప్రముఖ నృత్య గురువు సంధ్యారాజు మాట్లాడుతూ..ఇండో మలేషియ సాంస్కృతిక సదస్సులో పాల్గొనడం, ప్రతిష్టాత్మక జీ-20 సదస్సులో ప్రదర్శన చేసి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ్ వంటి ప్రముఖుల మన్ననలు పొందడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సరస్వతి ఉపాసకులు దైవాజ్ఞశర్మ, ప్రముఖ కవి రాధశ్రీ, సాంస్కృతిక పండితులు సాధన నర్సింహాచారి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చంచల్‌గూడలో ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించండి


మాట్లాడుతున్న గోషామహల్ వాసులు

అఫ్జల్‌గంజ్: చంచలగూడ జైలును నగర శివారు ప్రాంతాలకు తరలించి అదే చంచల్‌గూడ ప్రాంతంలో కొత్తగా ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని గోషామహల్ ప్రాంతవాసులు డిమాండ్ చేశారు. గోషామహల్ పోలీస్‌స్టేడియం పరిసరాల్లో లక్షలాది మంది నివసిస్తున్నందునా ఉస్మానియా ఆసుపత్రిని నిర్మిస్తే ప్రజలు అనారోగ్యపాలవుతారన్నారు. గణతంత్ర వేడుకల సందర్భంగా గోషామహల్‌కు చెందిన కేడీ.ధినేష్, ప్రేమ్‌కుమార్ శర్మ, అడ్వకేట్ గోపాల్‌రావు, ప్రదీప్ శర్మ, రాంచందర్ పూజారి చంచల్‌గూడ జైలు వద్దకు వెళ్లి ప్రసంగించారు. ఉస్మానియా ఆసుపత్రిని చంచల్‌గూడ ప్రాంతంలో నిర్మిస్తే లక్షలాది మందికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. గోషామహల్ ప్రజల మనోవేదనను సీఎం రేవంత్‌రెడ్డి గ్రహించి చంచల్‌గూడ ప్రాంతంలోనే ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మదినిండా.. మువ్వన్నెల జెండా

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎటు చూసినా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వాణిజ్య సముదాయాలు, కాలనీలు, బస్తీల్లో జాతీయ జెండాను ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.

– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం


పతాకావిష్కరణ చేస్తున్న ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, మహ్మద్ ఇలియాజ్ బుఖారి


జెండా ఆవిష్కరణలో శ్రీరాములు, బిట్ల హంస రాజ్, గంగాధర్, నర్సింగ్ రావు తదితరులు


రాయల్ ఇండియన్ హైస్కూల్‌లో..


వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు సయ్యద్ అబ్దుల్ సమి అథర్


నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానం వద్ద..


వేడుకల్లో అలియాబాద్ వెంకటేశ్వర కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు హనుమంతరావు, కమిటీ సభ్యులు


టీఎన్‌జీఓ కేంద్ర కార్యాలయంలో.. జగదీశ్వర్, డాక్టర్ ఎస్ఎం.ముజీబ్ హుస్సేనీలు


జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో.. డీఈఓ రోహిణి, శ్రీనివాస్ రెడ్డి, కేఆర్ రాజ్‌కుమార్‌లు


శాంతినగర్ శ్లోకా ది స్కూల్‌లో..


జియాగూడ సరస్వతి విద్యానికేతన్‌లో కార్పొరేటర్ దర్శన్, బాల్‌రాజ్ కౌలే, నర్సింగ్‌రావు


అనురాగ్ హ్యూమన్ సర్వీసెస్ ఆధ్వర్యంలో...


ఎగ్జిబిషన్‌లో..సొసైటీ ఉపాధ్యక్షుడు నిరంజన్ కార్యదర్శి సురేందర్‌రెడ్డి


మంగళ్‌హాట్ శ్రీ వైష్ణవి వనస్థలి పాఠశాలలో.. చైర్మన్ ఆర్.అంకిరెడ్డి తదితరులు


శారదనగర్ యోగా కేంద్రంలో..


వేడుకల్లో రాష్ట్ర ఫిషరీష్ చైర్మన్ మెట్టు సాయికుమార్


వాటర్‌బోర్డు ఎస్సీ ఎస్టీ కార్యాలయంలో.. లక్ష్మీనారాయణ తదితరులు


గోషామహల్‌లో..


వివేకానందనగర్‌లో..


వైద్య భవన్ వద్ద..


సరోజినిదేవి కంటి ఆసుపత్రిలో..


సెట్విన్‌లో.. చైర్మన్ గిరిధర్‌రెడ్డి, ఎండీ వేణుగోపాల్‌రావు


రెయిన్‌బజార్‌లో.. ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్, కార్పొరేటర్ వసీవుద్దీన్


కోఠి డీఎంహెచ్ఎస్ క్యాంపస్‌లో..


వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో..


శాస్త్రి పురంలో..


కార్వాన్‌లో మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్‌లో..


టోలిచౌకీలో..ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్


షేక్‌పేట్‌లో..


గుడిమల్కాపూర్‌లో.. బీజేపీ కార్వాన్ ఇన్‌చార్జి అమర్‌సింగ్


చందన్‌వాడిలో..


నారాయణ ఈ టెక్నో స్కూల్‌లో..

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

వేడుకల్లో మీర్‌చౌక్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, ప్యారసాని వెంకటేష్

ఉస్మాన్‌గంజ్‌లోని బాస్ కార్యాలయంలో..

కాకతీయ స్కూల్‌లో.. ప్రిన్సిపల్ వికాస్ చంద్ర తదితరులు

గౌలిపురాలో.. కార్పొరేటర్ ఆలే భాగ్యలక్ష్మి

బెరూన్ గౌలిపురాలో..

విద్యశ్రీ స్కూల్‌లో కరస్పాండెంట్ శ్యామ్‌వెరా, ప్రిన్సిపాల్ సునీత

కబూతర్‌ఖానాలో..తిరుపతి శ్రీనివాసరావు

ఛత్రినాక చౌరస్తాలో..

తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ కార్యాలయంలో..

## పీస్ అండ్ మైత్రి కమిటీ సభ్యులు పారదర్శకంగా పని చేయాలి


పీస్ అండ్ మైత్రి కమిటీ సభ్యులతో గోల్కొండలో సమావేశమైన ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: పీస్ అండ్ మైత్రి కమిటీ సభ్యులు మరింత పారదర్శకంగా పని చేయాలని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. ఆదివారం ఆయన గోల్కొండలో గోల్కొండ పీస్ అండ్ మైత్రి కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన పీస్ అండ్ మైత్రి కమిటీలు స్థానికంగా జరిగే పండుగలు, ఉత్సవాల సందర్భాలలో పోలీసులకు సహకరిస్తూ పండుగలు ప్రశాంతంగా జరిగేలా సహకారాన్ని అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీస్ అండ్ మైత్రి కమిటీ సభ్యులు ఆజామ్, ఖరుద్దీన్, ఆబేద్, ఇలియాస్ అలీ, మిర్జా ఎక్బాల్ అహ్మద్, నర్సింహ్మ, గోల్కొండ కోట సీనియర్ పరిరక్షణ అధికారి మల్లేశం తదితరులున్నారు.

## చెత్తను తొలగించరా..?


బాపూఘాట్‌లో పేరుకుపోయిన చెత్తాచెదారం


గత అక్టోబర్ నుంచి ఇక్కడే ఉన్న చెత్త కవర్లు

లంగర్‌హౌస్: ఓ వైపు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా బాపూఘాట్‌ను అభివృద్ధి చేస్తానని ముఖ్యమంత్రి చెబుతున్నారు. వాస్తవానికి ఇక్కడ పరిస్థితులు చూస్తే ముక్కున వేలు వేసుకోవాల్సిందే. ప్రతిరోజూ ఇక్కడ పరిసరాలను ఊడ్చే నాథుడు కరువయ్యారు. రోజు విషయం పక్కన పెడితే గత సంవత్సరం గాంధీజీ వర్ధంతి సందర్భంగా, అక్టోబర్‌లో గాంధీ జయంతి సందర్భంగా పూలతో పాటు చెత్తను కవర్లలో జీహెచ్‌ఎంసీ సిబ్బంది కట్టి బాపూఘాట్‌లోనే పక్కన పెట్టిపెట్టారు. సంవత్సరం గడుస్తున్నా ఆ చెత్త కవర్లు నేటికి తొలగించలేరంటే వారి నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది. మరో వైపు బాపూఘాట్ ప్రాంతంలో మద్యం సీసాలు దర్శనమిస్తుండటంతో ఈ ప్రాంతం డంప్‌యార్డును తలపిస్తుంది. ఇక బాపూ సమాధిని ప్రపంచ దేశాలు సైతం పవిత్ర ఆలయంగా భావిస్తుంటే ఇక్కడి సిబ్బంది చెప్పులతో బాపూ సమాధిపై పడుకొని బాపూఘాట్‌ను అపవిత్రం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు మేల్కొని బాపూఘాట్ పవిత్రతను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉత్తమ ప్రతిభతోనే గుర్తింపు


ఉత్తమ డ్రైవర్‌గా ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎంఏ సలీం

సాక్షి, సిటీబ్యూరో: విధులపై అంకితభావం..నిబద్ధతతో పనిచేసి మంచి ప్రతిభ కనబరచాలని, అప్పుడే గుర్తింపు వస్తుందని ఆర్టీసీ మెహిదీపట్నం డిపో మేనేజర్ బీవీకే మూర్తి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా డిపో ఆవరణలో ఆదివారం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్, సూపర్‌వైజర్లకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ.. రీజియన్‌లో మెహిదీపట్నం డిపోను మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కాగా ఆర్టీసీ పంచ సూత్రాలు పాటించడం వల్లే తనకు ఈ అవార్డు సాధ్యమైందని, ఇందుకు సహకరించిన డీఎం, ఇతర అధికారులకు ఉత్తమ డ్రైవర్‌గా ఎంపికైన ఎంఏ సలీం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ సరస్వతి, సూపరింటెండెంట్ కొండల్‌రావు, ఎంఎఫ్ ఎంఏ రహమాన్ తదితరులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన అవార్డు గ్రహీతలకు డీఎం సన్మానించి.. పురస్కారాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.